


# అడ్డం దారి

బలివాడ కాంతారావు

ప్రతాపరావు ప్రసిద్ధి అతను ఈ పట్నం బదిలీ మీద రాక ముందే ప్రయాణం చేసింది. ఒక కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక సంస్థకు పెద్దగా ఛార్జి తీసుకున్నాక పరిపాలనా పద్ధతులనే మార్చేడు. అతని పరిపాలనా శైలిని అర్థం చేసుకుని ఆచరించడానికి దిగువ ఆఫీసర్లు కొద్ది రోజులు తికమక పడ్డారు. తను ఆనెస్టుగా ఉండటమే కాదు, అలా తన సంస్థ అంతా ఉందని వచ్చిన రెండు నెలల్లోనే ప్రజలకు చాటగలిగాడు.

"ఏ ఫైలునూ ఇన్ ట్రేలో ఉంచని ప్రతాపరావు ఒకసారి ఒక ఫైలును పెండింగ్ ట్రేలో పడేశాడు. వారం రోజులైనా ఇంకా అక్కడే ఉంటే అతని పెర్సనల్ అసిస్టెంట్ ఫైలును ఇన్ ట్రేలో వేశాడు. ఆ రోజు ఉదయమే అతనిని పిలిచి—

"ఈ ఫైలు ఇక్కడికెలా వచ్చింది?" అని అడిగాడు.

"పెండింగ్ ట్రేలో మరిచిపోయి వదిలారని మళ్ళీ ఇక్కడ పెట్టాను."

"ఇందులో నీ అభ్యర్థి ఎవరైనా ఉన్నారా?"

"అబ్బే, లేరండీ."

మళ్ళీ ఫైలును పెండింగు ట్రేలో పడేశాడు. ఆ మరుసటి వారం ఆ ఫైలు గురించే తనకు బాగా తెలిసిన ఒక పెద్ద హోదాలో ఉన్న వ్యక్తి ఫోను చేశాడు. ఇంకో రెండు రోజుల్లో తన కింద ఆఫీసర్లు ఇద్దరు మరి కొన్ని వ్యవహారాలు మాట్లాడాక ఈ ఫైలు గురించే అడిగారు. లేడీస్ క్లబ్ నుంచి వచ్చిన ప్రతాపరావు భార్య "అంత సస్పెన్స్‌లో ఎందుకు పెట్టేస్తారు, అవునో కాదో తేల్చేకూడదా?" అంది.

ఇన్ని రికమెండేషన్లకు నోచుకున్నది ఈ ఫైలు. తను పసికట్టినట్లే ఇందులో ఏదో కుంభకోణం ఉండి ఉండాలి. తన న్యాయబుద్ధికి అంగాలుగా పెట్టుకున్న ఆఫీసర్లనే నమ్మలేని పరిస్థితి రాగానే మనసులో పెట్టుకుని బాధ పడే బదులు ఆ రిక్రూట్‌మెంటు బోర్డులో ఉన్న ముగ్గురు ఆఫీసర్లని పిలిచాడు.

"మీ ముగ్గురిలో అప్పుడే ఇద్దరు ఈ ఫైలు గురించి అడిగారు. ఎప్పుడైతే సెలక్షను అయిపోయిందో మీ పని పూర్తయింది కదా."

"పూర్తి కాలేదు సార్. వాళ్ళు రాసే పేపర్లు దిద్దాక, వాళ్ళు ఇచ్చిన జవాబులు విన్నాక మనసులో కొన్ని మమకారాలు ఏర్పడతాయ్. అందులో ఫలానా వాడ్ని నా సెక్షన్‌లో వేస్తే నా పని కొంత సులువవుతుందన్న ఆశతో అడిగాను" అన్నాడు ఇదివరకు ఆ ఫైలు గురించి అడిగిన ఒక ఆఫీసరు.

"ఈ అయిదుగురూ అంత తెలివైన వాళ్ళా?"

"అనుమానమైతే మీరే వాళ్ళని పిలిపించి ఇంటర్వ్యూ చెయ్యండి" అన్నాడు ఇంతవరకూ అడగని మూడో ఆఫీసరు సుధాకర్.

"వాళ్ళు ఉత్తి చవటలైతే. . ."

"ఎదుటి వాళ్ళ తెలివి తేటలు పరీక్షించి తీర్పు చెప్పేటప్పుడు పరీక్షించే వాడి తెలివి తేటలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. నిజాయితీ ఎవరి సొత్తయినా కాగలదు. ఒక్కరిదే కాదు సార్" అన్నాడు సుధాకర్ వినయంగానే.

ప్రతాపరావు ఒకసారి కళ్ళు విలబెట్టి సుధాకర్ వేపు చూసి, "ఇలా మాట్లాడి నీ మీద నా కున్న గౌరవాన్ని పెంచుకున్నావు. కీపిటప్" అని ముగ్గుర్నీ పంపేశాడు.

ఆ వారంలోనే ఒకరోజున అయిదుగురు అభ్యర్థులు వచ్చి ప్రతాపరావు ముందు నిలుచున్నారు. ఏభయి మందిని వడబోయ్యగా ఉత్తీర్ణులైన వారు ఈ అయిదుగురు. వాళ్ళ నుద్దేశించి — "మీ అయిదుగుర్ని విడివిడిగా కొన్ని ప్రశ్నలు వేస్తాను. నాకు కావలసింది నిజం— పూర్తి నిజం" అన్నాడు.

నలుగురూ తలలూపారు. అయిదో వాడు మాత్రం అన్నాడు—

"మేం చెప్పే నిజాన్ని మా మీదే అస్త్రంలా ప్రయోగించరని హామీ ఇవ్వండి."

ప్రతాపరావు ఒకసారి అతని వేపు దీక్షగా చూసి "నీ పేరు" అని అడిగాడు.

"రాయలు."

"రాయలా?"

"మా నాన్నగారు నేను శ్రీ కృష్ణదేవరాయ లంత ఉన్నతికి వచ్చి ఏ, ఐ. ఎ. ఎస్. ఆఫీసరో అవుతానని ఆ పేరు పెట్టారు. నేను బంటు నైనా కాలేక పోయానని దిగులుతో శ్రీకృష్ణదేవరాయల పేరును ఎస్. కె. డి. రాయలని మార్చేశాను."

"రాయలూ, కూర్చో" అన్నాడు.

మిగతా నలుగుర్నీ బయటకు పంపించాకే రాయలు ఎదరగా కుర్చీమీద కూర్చున్నాడు.

"నిజాన్ని నీ మీదే అస్త్రంలా ప్రయోగిస్తానన్న అనుమానం నీ కెలా వచ్చింది?"

"అయ్యా" మనం ఏది మంచి ఏది చెడు అన్నది. ఈ నాటికీ మనుధర్మశాస్త్రం కొలబద్దగా తీసుకునే అన్వయిస్తాం. మీరు దాన్నే తీసుకుంటే. . . .

"నేను కొలవవలసిన దేమిటో తెలుసుకోకుండా కొలబద్ద లెలా నిర్ణయించుకుంటాను? అలా నిర్ణయించుకోవడానికే మీ అయిదుగుర్నీ పిలిపించాను. పూర్తి నిజం తెలిస్తే నిర్ణయం సులువు కదా. నిజం తెలుసుకోవడానికే నిన్ను నా దగ్గరగా కూర్చో పెట్టింది" అన్నాడు ప్రతాపరావు.

"అడగండి"

"నీ పేరు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి లిస్టులో ఎలా పడింది?"

"ఎన్నాళ్ళ నించో ప్రయాస పడుతున్నాను. ప్రతివారం ఒకసారి ఎక్స్ఛేంజికి వెళ్ళే వాడిని. ఇంకా సీనియార్టీ పంపడానికి రాలే దనేవారు. ఆ ఎక్స్చేంజి వరండాలోనే ఒకసారి ఒకడు కలిశాడు. ఖర్చు పెడితే కానీ ఖ్యాతి రాదన్నాడు. అయిదు వందలు ఇస్తే పేరు పంపించే ఏర్పాటు చేస్తానన్నాడు. నా దగ్గర అంత లేదన్నాను. ఎంత ఉందన్నాడు. రెండు వందలు ఎలాగో అప్పుగా సంపాదించగల నన్నాను. ఆ రెండు వందలు ఇప్పుడు అడ్వాన్సుగా ఇయ్ అన్నాడు. మిగతా అప్పుడప్పుడు ఎడ్జస్టు చేసి ఇచ్చేస్తే ఆ సరికి

పేరు పంపిస్తావని అన్నాడు. మొదట తటపటాయించాను. ఈ పని చెయ్యకపోతే నా పేరు ఏ లిస్టులో పడదన్న అనుమానం రావడానికి చాలా కారణా లున్నాయ్."

"ఏమి టా కారణాలు? లంచం ఇవ్వకపోయినా పేరు ఎప్పుడో వస్తుంది కదా."

"ఈ సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగానికి పంపిస్తాడని గ్యారంటీ ఎక్కడ? ఏ ప్రయివేటు కంపెనీకో నూరూ నూటయాభై జీతానికి పంపే వాడు."


"అసలు నీ లంచం ఆఫీసరుకు అందిందా?"

"ఎవరికి ఎంత అందిందో తెలీదు కానీ, వాళ్ళు అనడం మాత్రం అంతా పంచుకుంటామనీ, కొంత పెర్సంటేజి పైకికూడా వెళుతున్నదనీ అన్నారు."

"ఇందులో నిజానిజాలు" వూహకే వదలేద్దాం. నీవు మాత్రం అయిదు వందలు మధ్యవర్తి ద్వారా లంచం ఇవ్వడం మాత్రం పూర్తి నిజం—అంతేనా?

"నేను అప్పు చేసి అయిదు వంద లివ్వడం


ప్రతి తల్లికీ కావలసింది...




కొత్త!

సై-బాన్* లోషన్

సురక్షితమైన, ఫలప్రదమైన పేనులమందు.
జిడ్డులేదు. ఆహ్లాదకరమైన సువాసన.

సై-బాన్ చాలా ఫలప్రదమైనది.
రాత్రి పూట దీనిని నెమ్మదిగా తలలో రుద్దండి. ఉదయానికల్లా చచ్చిన పేలనూ, ఈళ్ళనూ దువ్వి పారేయండి. తల అంటుకోనండి. పేల బాధనే మరచి పోతారు.

సై-బాన్‌కు జిడ్డు లేదు

సై-బాన్‌లో నూనెలేదు దాని మూలంగా తక్షణం సమస్యను సమూలంగా పెరికివేస్తుంది.
జిడ్డు లేదు గలేబులకు మరకలు పడవు. బాదరబందీ లేదు. సత్వరం వ్యాపిస్తుంది.

సై బాన్‌కు ఆహ్లాదకరమైన సువాసన ఉంది.

ఇతర పేలమందులలాగు సై-బాన్ కంపు కొట్టదు. దీనికి ఆహ్లాదకరమైన లవెండరు సువాసన ఉంది. రాత్రంతా ఈ సువాసన వేస్తూనే ఉంటుంది.

సై-బాన్ సురక్షితం

సై-బాన్ లోషన్ జుట్టుకూ, జుట్టు క్రింద చర్మానికీ సురక్షితం. సై-బాన్ లోషను ఉపయోగించడం మూలంగా జుట్టు రంగులో మార్పు కలగదు, జుట్టు రాలదు కూడా!
సహజమే. ఇది లెడర్‌లె నుంచి వస్తూంది ఐదు సంవత్సరాల, పరిశోధనకూ, పరీక్షలకూ ఇది ఫలితం.-ఈ పరీక్షల మూలంగా, ఇది నిస్సంకోచంగా సురక్షితమైనదనీ, ఫలప్రదమైనదనీ రుజువు అయ్యింది.
అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.




Lederle
లెడర్‌లె ఉత్పత్తి
* అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.

సై-బాన్*
రాత్రికిరాత్రే, పేలనూ, ఈళ్ళనూ హతమారుస్తుంది.

Sista's-CY-621 R Tel/78

